# కూలిన ఆశలు

దాసరి అన్నపూర్ణ



"స్సార్ !" పి ఎ నీళ్ళు నములుతూ నిలుచున్నాడు.

"ఏమిటి చెప్పండి ?" ఫైల్సు మధ్య నుండి తల ఎత్తకుండానే ముఖానికి పట్టిన చమట తుడుచుకుంటూ విసుగ్గా అడిగాడు మానేజరు ఉపేంద్ర

"మీకోసం మిసెస్ మూర్తిగారు !" పి ఎ చెప్పే మాట పూర్తికాకుండానే అసహనంగా తల అటూ ఇటూ వేగంగా త్రిప్పాడు ఉపేంద్ర

"ఈ రోజున నేనెవ్వర్నీ కలుసుకోను వీలు పడదని మీకపుడే రెండు మూడుసార్లు చెప్పాను ప్లీజ్ డోన్ట్ డిస్టర్బ్‌మి !" విసుగ్గా ఫైల్సు మధ్య తలదూర్చేశాడు పని ఒత్తిడివలన కలిగిన చికాకు అతని ముఖంలో స్పష్టంగా కనిపిస్తూంది అజాగ్రత్తగా — బాధ్యతారహితంగా ఆఫీసు ఫైల్సు విషయంలో ప్రవర్తించడం వుద్యోగి పట్ల క్షమించరాని నేరం అది ఎవరయినాసరే— బాధ్యతపట్ల ఏమరపాటు వుండకూడదు బ్రాంచాఫీసునుండి ఫైలు పోగొట్టిన ఒక వుద్యోగిని కేసు విషయమై తీవ్రంగా ఆలోచించి చివరకు సస్పెన్షన్ ఆర్డరు యివ్వడానికే నిశ్చయించుకున్నాడు ఉపేంద్ర వాచీవంక చూశాడు అప్పటికే అయిదయిపోయింది ఆఫీసు స్టాఫంతా వెళ్ళిపోయినట్లున్నారు లేచి చల్లటి మంచి నీళ్ళు త్రాగి విశ్రాంతిగా కుర్చీలో వెనక్కి వాలి ఒక్క క్షణం కళ్ళు మూసుకున్నాడు

"సార్ ! ఆమె ఎంత చెప్పినా వినడం లేదు మిమ్మల్నెలాగయినా కలుసుకోవాలట — ఉదయంనుండి ఆమె అలా కూర్చునే వున్నారు"

క్షణం ఆలోచించి— "సరే పంపించండి" గంభీరంగా అన్నాడు మరుక్షణంలో స్ప్రింగ్ డోర్ తెరుచుకుని లోపలికి రాబోతున్న మూప్పై అయిదేళ్ళ యువతి పాదాలు మరి ముందుకుపోలేనన్నట్లు అక్కడే నిలిచిపోయాయి ఆమె చేతి వ్రేళ్ళు స్ప్రింగ్ డోర్‌మీద బలంగా బిగుసుకున్నాయి

తనతో మాట్లాడటం కొరకు ఉదయం నుండి ఎదురుచూసి ఇపుడు చుక్కలు లెక్క పెడుతూ నడుస్తూందా? ఎంతకీ రాదేం లోపలికి ఏం ఆడవాళ్ళో ఎక్కడికి వచ్చినా హంసనడకలు టైం విలువ బొత్తిగా తెలుకోలేరు ఇక ఎంత మాత్రం సహనం పట్టలేని వాడిలా విసుగ్గా తల ఎత్తి చూసిన ఉపేంద్ర షాక్ తిన్నట్లుగా కళ్ళు వెడల్పు చేసుకుని ఆమెవంకే చూస్తూండి పోయాడు ఏనాటి మయూరి ? అతని కళ్ళ ముందు మయూరి— ఫైలు— మిసెస్ మూర్తి అన్నీ ఒకటిగాకలిసిపోయి గిరగిర తిరిగిపోతున్నాయి ఆమె కూడా అదే స్థితిలో వుంది ఎంత ఆశ్చర్యం ? ఏనాటి ఉపేంద్ర— ఇంత కాలానికీ విధంగా— ఏనాడూ ఊహించని స్థానంలోవున్న ఉపేంద్ర దగ్గరకు తానీ స్థితిలో ఒక నిరుపేదగా నడిచిరావడం ఎంతవిచిత్రం జీవితంలో సంభవం కానిది— అసంభవమైనది వుండనే వుండదేమో! ఆమె మనసు పరిపరి విధాల పోతున్నా— ఆమె పాదాలు కదలికను మరచిపోయినట్లు నేలకు అంటుకునే వుండిపోయాయి మంచు బొమ్మలా స్ప్రింగ్ డోర్ దగ్గరే నిలిచిపోయింది ఆమె ఎంత మార్పు ? ఆ కళ్ళల్లో— రూపంలో బోలెడన్ని కోరికలు ఆశలు గంతులేస్తూ వుండేవి ఆనాడి మయూరి ఊహలు రాజహంసల్లా రెక్కలు చాచుకుని ఆకాశంలో ఎత్తుగా విహరించేవి ఈనాడు ఆ మెరుపులు— ఆశలు ఏమై పోయాయి కాంతిలేని కళ్ళు కన్నీటి కథల్ని వినిపించడానికి సిద్ధంగా వున్నట్లున్నాయి వయసు తెచ్చిన మార్పుకంటె ఎక్కువగా ఆమెలో మార్పు కనిపిస్తూంది రెప్పవేయడం మరచిన ఉపేంద్ర కళ్ళల్లో ఒకనాటి అందమైన మయూరి గంతులువేస్తూ వచ్చి నిలుచుంది

* * *

ఉపేంద్ర, మయూరి ఒకే స్కూల్లో కలసి చదువుకున్నారు తెల్లగా బొద్దుగా, పువ్వులా వుండే మయూరి అంటే ఉపేంద్రకు ఎంతో యిష్టం ఆ పాపతో మాట్లాడాలన్నా— కలసి తిరగాలన్నా వుత్సాహం వుప్పొంగేది అతనిలో

మయూరి కిష్టమైన వస్తువేదయినా వున్నదంటే అది ఎలాగయినా సంపాదించి ఆమె కివ్వడంలో ఎంతో ఆనందాన్ని అనుభవించేవాడు ఒక్కోసారి ఆ పని మీద క్లాసు కూడా ఎగ్గొట్టే వాడు అంతకంటె అతనికి ఆసక్తికరమైన విషయం మరొకటి వుంది ఆటల్లో వున్నాడంటే ఏ విషయమూ పట్టేదికాదు చదువు, తిండి, ఇల్లు అన్ని మరచిపోయాడా అన్నట్లుండేవాడు ఆ విధంగా చదువు మీద ఏర్పడిన అశ్రద్ధ — ఆటలమీద ఎక్కువయిన శ్రద్ధా కలసి ఉపేంద్రను చదువులో వెనకబడేట్లు చేశాయి మయూరి డిగ్రీ పూర్తిచేసేసరికి ఉపేంద్ర ఇంకా సెకండియర్‌లోనే వున్నాడు మయూరి దృష్టిలో

ఉపేంద్ర ఒక మొద్దబ్బాయిగా గుర్తింపబడ్డాడు అతని మాటలన్నా—పనులన్నా ఒక అలక్ష్య భావం ఏర్పడిపోయింది ఆమెలో ఆతనితో చనువుగా తిరగడానికి, సరదాగా కాలక్షేపం చేయడానికి ఆమెకు అభ్యంతరమూ కనిపించలేదు పైగా దృఢంగా, ఆరోగ్యంగా వుండే ఉపేంద్ర ఆమెకో బాడీగార్డులా కనిపించాడు వయసుతోపాటు పదింతలుగా అందాన్ని నింపుకున్న మయూరి పట్ల మరింత ఆరాధనాభావంతో వున్న ఆతనికి ఆమె చూపే నిర్లక్ష్యభావంగావి, ఆమెలో కలిగిన మార్పుగాని గుర్తించలేకపోయాడు మయూరి ఉద్యోగంలో జాయినయింది ఉపేంద్ర డిగ్రీ పూర్తిచేసి, అతికష్టం మీద వుద్యోగం సంపాదించి జాయినయ్యే ముందు రోజున మయూరితో అన్నాడు

"మయూరీ ! నాకు వుద్యోగం వచ్చింది ఇక మనం దూరదూరంగా వుండటానికి ఏ అడ్డూ కనిపించడంలేదు నేను ప్రత్యేకించి నా మనసు విప్పిచెప్పేదేంలేదు మయూరీ ! ఆ మనసునిండా నివే వున్నావు నీ మధురమైన మనసు విప్పిచెప్పు, మయూరీ !" టాంక్ బండ్ మీద వీస్తున్న చల్లగాలులు గిలిగింతలు రేపుతూంటే మయూరి చేతిని తన చేతిలోకి తీసుకుని మృదువుగా నిమురుతూ తన్మయత్వంతో కన్నులు మూసుకున్నాడు ఉపేంద్ర

గట్టిగా నవ్వుతూ ఉపేంద్ర చేతినుండి తన చేతిని తీసివేసుకుంది మయూరి

"ఓహ్ వండర్ ఫుల్, ఉపేంద్రా ! డైలాగ్సు చాలా బావున్నాయి చదువు త్వరగా ఒంటబట్టకపోయినా ప్రేమ పైత్యం బాగానే తలకెక్కింది !" ఇంకా నవ్వుతూనే వుంది మయూరి

"అంటే ? అంటే ?" తెల్లబోయాడు ఉపేంద్ర

"చూడు, ఉపేంద్రా ! చిన్ననాటినుండి స్నేహంగా, సరదాగా తిరిగినంత మాత్రాన దానికి నీవు ప్రేమ — పెళ్ళి అంటూ అర్థాలు తీయడం బావుండలేదు జీవితంలో పెళ్ళి ఒక్కటే ముఖ్యంకాదు భవిష్యత్తులో పైపైకి రావాలనే పట్టుదల వుండాలి "

'పెళ్ళికి — నా చదువుకి — ప్రేమకి సంబంధం ఏమిటి ? నేనడుగుతున్నది మన పెళ్ళి గురించే !" మనసులో ఇంకా ఆశ్చర్యపోతూనే పొంగుతున్న కోపావేశాన్ని అణచుకుంటూ అన్నాడు

"అవును నేను చెబుతున్నదికూడా దాని గురించే — నాకు జీవితం మీద చాలా ఆశలు, కోరికలు వున్నాయి, ఉపేంద్రా ! నాకు తెలియక నిన్నేమైనా బాధకు గురిచేసి వుంటే క్షమించు బై !" చకచకా వెళ్ళిపోయింది మయూరి

హతాశుడయ్యాడు ఉపేంద్ర అతనిలో రేగిన అవమానపు జ్వాల మనసుని దహించి

# కూలిన ఆశలు

వేస్తూంటే పశ్చిమాన కృంగిపోతున్న సూర్యునిలాగానే ఉపేంద్ర ముఖంకూడా ఎర్రగా కందిపోయింది

* * *

"అమ్మా! క్రితంసారి అన్నావు గుర్తుందా ఒక అమ్మాయి గురించి నీకిష్టమయితే నాకే అభ్యంతరంలేదు !" ఆశ్చర్యంగా చూస్తున్న తల్లి చూపుల్ని గమనించనట్లుగా భోజనం ముగించి లేచి వెళ్ళిపోయాడు ఉపేంద్ర తల్లీ—తండ్రీ ప్రశ్నార్థకంగా ఒకరి ముఖంలోకి ఒకరు చూసుకున్నారు

కొంతకాలానికి రాధా— ఉపేంద్రల వివాహం అతి నిరాడంబరంగా జరిగిపోయింది పార్టీకి అందరితోపాటు మయూరికూడా వచ్చింది మండే మంటలమీద మంచుపొర కప్పి చిరునవ్వుతో రాధని పరిచయం చేశాడు ఉపేంద్ర రాధ సౌందర్యాన్ని చూస్తూ రెప్పవేయడం కూడా మరచిపోయింది మయూరి

కాలం నిర్మలంగా కదలిపోతూంది రాధా—ఉపేంద్రల జీవితంలోకి మధురిమను పంచుతూ రాధలోని అమాయకత్వం ముగ్ధత్వం ఉపేంద్రను మరీ మరీ ఆకర్షిస్తున్నాయి

"రాధా! నీ సాంగత్యంలో ఇంత మాధుర్యం వుంటుందని నేననుకోలేదు !" ఆమె నుదుట నాట్యం చేస్తున్న ముంగురుల్ని మృదువుగా సవరిస్తూ అన్నాడు

"నేను కూడా ఇంత అదృష్టవంతురాల్నని ఎన్నడూ అనుకోలేదు కట్నం ఆశించకుండా నన్ను భార్యగా స్వీకరించిన మీ ఔన్నత్య నీడ చాలు !" కన్నులు అరమోడ్చింది రాధ

మనిషి సుఖజీవనానికి తొలిమెట్టు రాజీపడి జీవించడం ఉపేంద్ర చాలవరకు పరిస్థితులతో రాజీపడి జీవించడం నేర్చుకున్నాడు

మయూరి వెడ్డింగ్ పట్టుకుని వచ్చి, రాధా — ఉపేంద్రలను తన పెళ్ళికి రమ్మని కోరింది తనక్కాబోయే భర్త పెద్దఉద్యోగస్థుడని మాటల మధ్య వెల్లడించిన ఆమె ఆడంబరాతిశయానికి మనసులోనే నవ్వుకున్నాడు అంతేగాక ఆమె అలంకరణ — నడక మాటతీరు మారాయని గ్రహించాడు

ఉపేంద్రకు మయూరి పెళ్ళికి వెళ్ళాలని పించలేదు గ్రీటింగ్సు పంపించి ఊరుకున్నాడు

భర్తతో వెళ్ళబోయేముందు ఉపేంద్రను ఒకసారి కలుసుకుని వెళ్ళాలనే కోరికతో ఉపేంద్ర గుమ్మంలో అడుగుపెట్టిన మయూరి ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేక పోయింది అక్కడ కనిపిస్తున్న దృశ్యానికి ఆమె ముఖంలో ఎందుకో కొద్దిగా కళ తప్పినట్లయింది ముందుకి వెళ్ళాలో వెనక్కి వెళ్ళాలో తోచక సందిగ్ధంలో వున్న మయూరిని చూసిన రాధ సిగ్గుతో భర్త ఒడి నుండి పక్కకు తప్పుకుంది

ఉపేంద్ర చిరునవ్వు తెచ్చిపెట్టుకున్నాడు కుర్చీలోకూర్చుంటూ ముఖానికి నవ్వుపులుముకుని అంది మయూరి,

"ఏమిటి ఉపేంద్రా ! క్రొత్తగా [illegible]న్నవు ?"

"అబ్బే అదేం లేదే !" తడబాటుని కప్పిపుచ్చుకున్నాడు

మయూరి రాక అతని మనసు నెవరో కెలుకుతున్నట్లుగా వుంది గంటలు క్షణాల్లో కబుర్లతో కరిగించిన వాళ్ళకీనాడు మాటలే కరువయ్యాయి ఆ నిశ్శబ్దం యిద్దరికీ యిబ్బందిగానే వుంది కుర్చీలో మయూరి అటు ఇటు కదలి నెమ్మదిగా అంది,

"నీ మిసెస్ ఏం చదువుకుందో చెప్పా లేదు ?"

"ఏ చదువూ యివ్వలేని సంస్కారమే ఆమె చదువు ?" చిరునవ్వుతో అన్నాడు భార్యపట్ల ఆతనికున్న అభిమానానికి అసూయతో ఆమె మనసు మెరమెరలాడింది ఆమె మనసు ఎందుకా విధంగా బలహీనమైపోతుందో ఆమెకే అర్థం కాలేదు లేచి నిలుచుంది మయూరి

"వస్తాను, ఉపేంద్రా ! ఆయనతోకలిసి బాంబే వెళ్ళిపోతున్నాను వెళ్ళేముందు నిన్నొకసారి చూడాలనిపించి వచ్చాను బై !" వెళ్ళిపోయింది మయూరి

* * *

ఉపేంద్ర జీవితంలో అనుకోని సమస్యలు వచ్చిపడ్డాయి తండ్రికి పక్షవాతం రావడంతో ఆ ఇంటి వాతావరణమే మారిపోయింది తండ్రి మందులకీ, వున్న ఒక్క తమ్ముడి చదువుకి, ఇంటి ఖర్చులకి ఉపేంద్ర జీతం చాలక పరిస్థితి విషమంగా తయారయింది సమయస్ఫూర్తిగల రాధ ఉపేంద్రకు కుడిభుజంలా నిలిచింది వుద్యోగానికి అప్లైచేసి దానికోసం ఎదురు తెన్నులు చూస్తూ కాలం వృథాకానీయకుండా ఇంట్లో కుట్టుమిషను ప్రారంభించింది

బాధ్యతలు మెడకు ఉచ్చులా బిగుసుకుంటున్నా ఆతను తలపెట్టిన పథకాన్ని నెరవేర్చుకోవడానికి రెట్టించిన పట్టుదలతో ఆత్మవిశ్వాసంతో ఒక్కొక్క మెట్టూ పైకెక్కే ప్రయత్నంలో సఫలీకృతుడవుతున్నాడు

వేసవి వడగాడ్పులంతరించగానే చల్లని తొలకరి జల్లులు పుడమికి పులకింతలు కలిగించినట్లుగా ఉపేంద్ర జీవితంలోకి వసంతం తొంగి చూసింది ఉపేంద్ర మానేజరుగా ప్రమోటు కావడం, రాధ ఉపేంద్రల జీవితంలోకి బోసినవ్వుల బాబు అవతరించడం అన్నీ వరుసగా జరిగిపోయాయి

ఆవేశాలు, ఆడంబరాలు సంఘంలో ప్రదర్శించాలనుకునే భేషజాలు వదులుకుంటే ప్రతిఒక్కరూ కొద్దిగానయినా సుఖశాంతుల్ని పొందగలరనిపించింది ఉపేంద్రకు

అంతలో ఏదో దబ్బున పడిన శబ్దానికి

ఉలిక్కిపడి యీ లోకంలోకి వచ్చిన ఉపేంద్ర నేలమీద స్పృహతప్పి పడివున్న మయూరిని చూస్తూనే ఖంగారుగా లేచి వచ్చాడు ఆమె ముఖం మీద నీళ్ళు జల్లి మెలుకువ తెప్పించడానికి ప్రయత్నిస్తూనే ఆమె పట్ల తానంత సేపు చూపిన నిర్లక్ష్యానికి తిట్టుకున్నాడు ఎంతసేపటికి ఆమెకు మెలకువ వచ్చే సూచన కనిపించకపోవడంతో ఆమెను తీసుకుని హాస్పటల్ వైపుగా కారుని పోనిచ్చాడు

*        *        *

''మయూరీ !'' చిక్కిన ముఖంచుట్టూ ముసురుకున్న ముంగురుల్ని సున్నితంగా వెనక్కి సర్దుతూ మృదువుగా పిలిచాడు ఉపేంద్ర సన్నగా మూలుగుతూ ఉపేంద్ర వంక ఒకసారి చూసి మళ్ళీ కళ్ళు మూసుకుంది మయూరి అప్పటికామెకు స్పృహ తప్పి పద్దెనిమిది గంటలయింది అప్పట్నుండి ఉపేంద్ర మయూరి దగ్గరే వున్నాడు

''ష్యూర్ ఆల్‌రైట్ మిస్టర్, ఉపేంద్రా ! ఆమె మానసికంగా వీక్ అయ్యారు ఈ రోజుకి వుంచి రేపు ఉదయమే తీసుకువెళ్ళండి !'' స్పృహ వచ్చిన మయూరిని చూసి వెళ్ళాడు డాక్టర్

ముందు రోజు రాత్రి ఆ మరునాడు కూడా ఉపేంద్ర ఇంటికి రాకపోవడంతో రాధ కంగారుగా ఆఫీసుకి ఫోను చేసింది ఉపేంద్ర హాస్పటల్‌లో వున్నాడని తెలియగానే ఆమె శిలాప్రతిమే అయింది హార్లిక్సు కలిపి నెమ్మదిగా మయూరి చేత త్రాగిస్తూ సాలోచనగా ఆమె ముఖంలోకి చూశాడు తనే ప్రశ్న వేసినా సమాధానం చెప్పడానికి సుముఖంగా లేదని గ్రహించిన ఉపేంద్ర మౌనంగా దిండ్లు సర్ది పడుకోబెట్టాడు నీరసంగా ఒకసారి కనురెప్పలెత్తి ఉపేంద్ర వంక చూసిన మయూరి కళ్ళు కన్నీటితో నిండిపోతూంటే భారంగా దిండ్లనానుకుని కళ్ళు మూసుకుంది

రాధకు ఫోను చేసి పరిస్థితి వివరించి చెప్పాలని గుమ్మం వైపుగా నాలుగడుగులు

# కూలిన ఆశలు

వేశాడో లేదో ఎదురుగా రాధ — ఆమె ముఖంలో ఆందోళన భయం మిళితమై వున్నాయి

''రాధా !'' విస్మయంగా పిలిచాడు

కళ్ళు విప్పార్చుకుని చూస్తున్న రాధ తేలిగ్గా నిట్టూర్చుతూ గుండెలమీద చేయి వేసుకుంది ''అమ్మయ్య ఎంత హడలిపోయానో — ఎన్ని దేవుళ్ళకు మొక్కానో మీకేం తెలుసు !'' సగం నిశ్చింత — సగం నిష్ఠూరత ధ్వనించాయి ఆ గొంతులో

''నీకంతా వివరంగా చెబుతాను రా బయటకువెళ్ళి మాట్లాడుకుందాం !

అప్పుడు చూసింది రాధ మయూరిని

అంతా విన్న ఆమె మనసు జాలితో నిండిపోయింది ఆమెదగ్గర కూర్చుని కాసేపు మాట్లాడి ఉపేంద్రతో అంది

''రేపు మన యింటికి తీసుకురండి ఆమె కోలుకున్నాక పంపించవచ్చును !'' మయూరి నిర్లిప్తంగా వుండిపోయింది

*        *        *

ఆ మరునాడు ఉదయమే టాక్సీకోసం వెళ్ళిన ఉపేంద్ర తిరిగి వచ్చేసరికి మయూరి రూమ్‌లో లేదు అటూ ఇటూ చూస్తున్న ఉపేంద్ర చేతిలో నర్సు ఒక కవరుపెట్టి ఆమె వెళ్ళిపోయానని మీతో చెప్పమన్నారు ! అంది దిగ్భ్రాంతి చెందిన ఉపేంద్ర తేరుకుని కవరు చించి చదవడం మొదలుపెట్టాడు

'ఉపేంద్రా ! నన్ను క్షమిస్తావుకదూ నీ మంచితనాన్ని — ఋణ భారాన్ని మోసే శక్తి లేకనే వెళ్ళిపోతున్నాను అడగే అర్హత లేకపోయినా క్షమించమని ఆశతో అడుగుతున్నాను ఉపేంద్రా ! అదృష్టాన్ని వెతుక్కుంటూ నేను వెళితే ఆ అదృష్టమే నిన్ను వెతుక్కుంటూవచ్చి నీ కృషికి చేయూతనిచ్చి నిలబెట్టి నన్ను అధపాతాళానికి త్రొక్కివేసింది అతి భయంకర పరిస్థితులు నన్ను చుట్టుముట్టాయి ఆ పరిస్థితినుండి నేను తప్పించుకోలేను— నన్నెవరూ తప్పించనూలేరు, ఉపేంద్రా ! నన్ను ఓదార్చగలిగే తల్లిదండ్రులుకూడా నాకు కరువయ్యారు నా తల్లిదండ్రులకి ఒక్కర్తెనీ గారాలపట్టిగా పుట్టి పెరిగాను కష్టమనేది తెలియకుండా గాలిలో మేడలు కట్టుకుంటూ ఊహలకు రెక్కలిచ్చాను ఈనాడు కూలిపోయిన బాధలకు తట్టుకోలేక విలవిల్లాడుతున్నాను ఒకప్పుడు నా ప్రతి మాటలోను నీపట్ల చులకన భావం ధ్వనించేది ఇపుడు నా మీద నాకే జాలి కలుగుతూంది చాలా స్వార్థానుకదూ !''

సెలవు

మయూరి

ఆవేదనతో ఉపేంద్ర మనసు విలవిల్లాడింది


నీకు నేను వున్నాను మయూరీ ! నీకు నేను వున్నాను ! అప్పటికపుడే ఉపేంద్ర మద్రాసు ప్రయాణమై బ్రాంచాఫీసులో ఆమె అడ్రసు తీసుకుని ఇంటికివెళ్ళాడు

అతిసాధారణమయిన పెంకుటిల్లది ఇంటి చుట్టూ ఖాళీ స్థలం వుంది వెదురు బద్దలతో అల్లిన దడి లవసాన దశలో వుంది రంగులు వెలి పోయి — గుంటలు పడిన గచ్చులతో కళావిహీనంగా వుందాయిల్లు నెమ్మదిగా వరండా మెట్లు ఎక్కబోతున్న ఉపేంద్ర చటుక్కున ఆగిపోయాడు ఇంట్లోనుండి పెద్దగా వినిపించే కేకలతోపాటు — వున్నట్టుండి తెరుచుకున్న తలుపుల మధ్యనుండి ఎవరో విసిరేసిన బంతిలా వాకిట్లోకి వచ్చిపడింది మయూరి అంతకంటే వేగంగా శబ్దంతో మూసుకున్నాయి తలుపులు గాలి స్తంభించినట్లుగా వాతావరణమంతా నిశ్శబ్దం అలుముకుంది నెమ్మదిగా మోచేతి మీద లేచి — రక్తం చిందే చోట పవిటచెంగుతో అద్దుతూ మూర్తీభవించిన శోకదేవతలా వున్న మయూరి, తన దగ్గర ఎవరో నిలుచున్నట్లయి తలఎత్తి ఉపేంద్రను చూసి నిర్ఘాంతపోయింది నీళ్ళు నిండిన కళ్ళతో ఆమె ముఖంలోకే చూస్తున్న ఉపేంద్ర ఆత్మీయంగా లేవనెత్తాడు అకస్మాత్తుగా ఆత్మీయుడనేవాడు ఎదురుగా వుండేసరికి ఆమెలో దాగిన దుఃఖమంతా విరుచుకుపడింది వెక్కి వెక్కి ఏడుస్తూ ఉపేంద్ర భుజంమీద వాలిపోయింది అతని చేతులు ఆమెని చుట్టి ఓదార్పుగా నిమిరాయి

'మయూరీ ! నీ సమస్య ఏమిటో అంతుచిక్కకుండా వుంది చెప్పు — ప్లీజ్ నా చేతనయిన సహాయం చేస్తాను !''

పెద్ద వురుము వురిమినట్లుగా దఢాల్న తెరుచుకున్న తలుపుల మధ్య చంకల క్రింద కర్రల సాయంతో నిలుచున్న ఆతని కళ్ళు అగ్నిగోళాల్లా ప్రజ్వరిల్లుతూంటే తీక్షణంగా మయూరి వంక చూశాడు

''అదేం చెబుతుంది నేను చెబుతాను విను మొగుడు అవిటివాడయి అప్రయోజకుడిగా పడివుంటే ఏ ఆడదయినా ఏం చేయగలుతుంది



# ధర్మపథం

—బులుసు వేంకటరమణయ్య



## భగవద్విశ్వాసం

భగవంతుడు భక్తపరాదీనుడు తన్ను నమ్ముకున్న భక్తులను సర్వకాల సర్వావస్థలలోనూ రక్షిస్తూనే ఉంటాడు భక్తులు కూడా అన్నిటికీ ఆయిననే నమ్ముకుని ఉండాలి అట్టి భక్తులు రాత్రింబగళ్ళు విచక్షణ లేక ఎకాకిగా పర్యటిస్తూ ఉన్నా నిర్భయంగానూ ధైర్యంగానూ ఉంటారు

ఆడిదం సూరకవి విజయనగర ప్రభువులకు ఆశ్రితుడు అయినా ఆర్దికంగా అతనికి శ్రమగానే ఉండేది అతడు దేశ సంచారం చేస్తూ శ్రీమంతుల వల్ల జమీందారులవల్ల సహాయం పొందుతూ కాలం గడిపేవాడు ఒకప్పుడు ఆయన బొబ్బిలి సంస్థానానికి వెళ్ళి అక్కడి ప్రభువు రావు రంగారాయనిం వారిని దర్శించాడు విజయనగరం వారికీ బొబ్బిలి వారికీ బద్ద విరోదం అయినా కవులకు దానితో సంబందం లేనందున తన్ను రంగారాయనింగారు సత్కరించ గలరనే సంకల్పంతోనే సూరకవి ఆయన వద్దకు వెళ్లాడు కాని అలా జరగలేదు ఆ జమీందారు సూరకవి యెదుట విజయనగర ప్రభువును వినరాని దుర్భాషలాడి మనస్సును మిక్కిలి గాయ పరిచాడు ఆత్మాబిమానం ప్రభువుల యెడ భక్తి గల ఆ కవి ఇదిగో! ఇంత అసభ్యంగా ప్రవర్తించిన నీ రాజ్యంలో ఒక క్షణమయినా నిలవకూడదు అని తటాలున లేచి బయలుదేరాడు అప్పటికే సాయంకాలమయింది అందకారం నలువైపులా వ్యాపించసాగింది

సూర కవి ఆమడ దూరమైనా ప్రయాణం చేస్తేనేగాని బొబ్బిలి రాజ్యపు పొలి మేరను దాట లేడు ఏ రాత్రికయినా దాటి పోయి ప్రక్క గ్రామంలో రాత్రి గడప దలచుకొని అన్నిటికీ శ్రీరాముడే దిక్కని అతన్ని స్మరిస్తూ ప్రయాణం సాగించాడు

బొబ్బిలి జమీందారూ పట్టుదల మనిషే! దారిలో సూర కవిని అంత మొందించడానికి ఆయన నలుగురు బోయ వాళ్లను పంపాడు కొంత రాత్రి గడిచాక వాళ్ళు సూర కవిని సమీపించి చుట్టుముట్టారు కాని వాళ్లకు ఆ కవి ముందు హనుమ్సుగ్రీవ లక్ష్మణులతో కూడిన శ్రీరాముడు కాన వచ్చాడు వాళ్లకు ఆశ్చర్యంతో పాటు ఎంతో బయం కలిగింది వాళ్ళు గడగడ వణుకుతూ ప్రాణాలు దక్కించుకోడానికి పరారి అయ్యారు ఇదంతా గమనిస్తూ ఉన్న సూరకవి నవ్వుకుంటూ రావు రంగారాయని గురించి ఒక పద్యం చెప్పాడు అది యీ సంఘటనకు దృష్టాంతంగా నేటికీ నిలిచి ఉన్నది ఆ పద్యం యిది-

హనుమంతుం డెదుటన్ దివాకరసుతుం డా
చెంత సౌమిత్రియున్
తను సేవింపగ జానకీ విభుడు వాత్సల్యంతో
నిల్చి యిం
పున నన్నెప్పుడు కాచుచుండగను ఈ బోయా
దముల్ కిన్కచే
నను చంపంగలవారె రావు కుల జన్మా!
రంగరాయోత్తమా!

భగవంతుడు తన భక్తులను ఎలా ఉపేక్షించగలడు?

దొరికిన స్నేహాన్నల్లా అంది పుచ్చుకోవడానికే ప్రయత్నిస్తుంది దానికి నీలా అనేకుంది వున్నారు గడప దాటలేని నా అ స హా య త అలుసుగా తీసుకుని!'' అతి నీచంగా ఆవేశంగా అరుస్తున్న అతను ఫిట్స్ వచ్చిన వాడిలా నేల మీద కూలిపోయి రోదించసాగాడు మ యూ రి రెండంగల్లో భర్తను సమీపించి ఉపేంద్ర సాయంతో మంచం మీద చేర్చి రెండు మాత్రలు అతని నోటిలో వేసి దుప్పటి కప్పింది కాస్సేపటికి అతను మత్తులోకి జారిపోయాడు అలసటగా నేలమీద గోడవారగా కూర్చుండిపోయి కళ్లు మూసుకుంది మ యూ రి భయంకరమైన నిశ్శబ్దంలో మూగవాడిలా నిలబడ్డాడు ఉపేంద్ర

''ఉపేంద్రా!'' చాలసేపటికి నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ వచ్చిన ఏడుపుకి వులిక్కిపడ్డాడు ఉపేంద్ర కళ్లు మూసుకునే చెప్పుకుపోతూంది మయూరి

''చూశావుగా ఇదీ నా జీవితం ఆయన రెండు చేతులా సంపాదించినంతకాలం ముందు చూపనేది లేకుండా కులాసాగా జీవితాన్ని అనుభవించాం స్వర్గ సౌఖ్యాల మధ్య వున్నామనుకునే సమయంలో యాక్సిడెంటు కావడం — ఆయన ఎడమకాలు పూర్తిగా తీసివేయాల్సి రావడంతో మానసికంగా ఆయన బాగా కృంగిపోయారు ఎవరుమాత్రం ఎంతకాలం ఆదుకుంటారు కూర్చుని తింటే కొండలైనా తరుగుతాయన్నట్లుగా వున్న ఆస్తి పెద్ద బంగళా అన్నీ పోగొట్టుకుని ఈనాడు నేను వుద్యోగం చేయకపోతే ఇల్లు గడవని పరిస్థితి వచ్చింది చనిపోతూ నాన్న యిచ్చిన కొద్దిపాటి ఆస్థి మాత్రం పాప చదువు కోసం వుంచాను ఈ పరిస్థితులలో పాపని మా మధ్య వుంచడం మంచిది కాదని గుండె రాయి చేసుకుని హాస్టల్‌లోవుంచి చదివిస్తున్నాను

ఆయన స్వతహాగా మంచివారే నిస్సహాయత ఆయన మానసిక స్థితిని భయంకరంగా మార్చివేసి నన్ను హింసించే స్థితికి దిగజారారు ఇది ఉపేంద్రా! అపరిష్కృతంగా మిగిలిపోయిన నా జీవిత సమస్య

తలవనితలంపుగా నిన్ను కలవడం— ఆ మానేజరు నీవే కావడం ఊహించని పరిస్థితులు జీవితం ఎంత చిత్రమైనది!'' దీర్ఘంగా నిట్టూర్పుతూ ఆవేదనగా ఆగి ఆగి అంది మయూరి

'ఉపేంద్రా! వెళ్ళు వెళ్ళిపో ఉపేంద్రా! ఆయనకి మెలకువ రాకుండా వెళ్ళిపోవడమే నీవు నాకు ఉపకారం చేసినవాడివవుతావు దయచేసి త్వరాగా వె ళ్ళి పో''

దోసిట్లో ముఖం దాచుకున్న మయూరి కళ్ళు తెరిచి చూసేసరికి బరువుగా నడుస్తూ గేటు దాటి వెళ్ళిపోతున్న ఉపేంద్ర— కన్నీరు నిండిన కళ్ళకు లీలగా కనిపించాడు మయూరి శిలా ప్రతిమే అయింది

★